


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 11 ఆగస్టు 2025

పేజీలు 8



శ్రీ రాయలు వారి బృందావనంకు పట్టు వస్త్రాల సమర్పణ

### ఓం నమో గురు సార్వభౌమా..

# బృందావనవాస

- శ్రీమఠంలో వైభవంగా పూర్వారాధన
- శ్రీరంగం నుండి పట్టు వస్త్రాలు సమర్పణ
- భక్తుల సుభిక్షంకు..శ్రీ రాఘవేంద్రుల అనుగ్రహం..
- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థులు



మూల రాములకు పూజలు చేపడుతున్న పీఠాదిపతులు

**మంత్రాలయం( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** ఓ నమో గురుసార్వభౌమా.. నిజ బృందవనవాస మీ అనుగ్రహం భక్తులైన మాపై కరుణతో చూపించి కామదేనువు వలే కాపాడవయ్యాఅంటూ మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వాముల భక్తుల గోవిందనామ స్మరణతో శ్రీ రాఘవేంద్రుల కోవెలలో వేడుకున్నారు. భక్తులు హరి హరి ద్వనులతో పావన తుంగభద్ర తీరం వేదమంత్ర ఘోషతో అలల సవ్వడిలో శ్రీ హరి నామంగా ద్వనించింది.. శ్రీ రాయరు వారి 354వ సప్త రాత్రోత్సవాల్లో బాగంగా మూడవరోజు శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు పూర్వారాధనలో భాగంగా విశేషంగా పూజలు చేపట్టారు. శ్రీ మూలా రాములకు పాదపూజలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి బృందావనానికి పంచామృతాభిషేకం, పుష్ప అలంకారణ చూడముచ్చటగా అలంకరించారు. శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థలు మిగతా 2లో



శ్రీ మఠంలో భక్తులు

### కంభళదిన్నె జడ్పీ పాఠశాల

# అస్తవ్యస్థం..!!




పాఠశాలకు ప్రహారీ గోడ,గేటు లేని దృశ్యం, పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న దృశ్యం

- నాడు.. నేడు పథకం కింద అసంపూర్తిగా పాఠశాల భవనాలు
- చాలీచాలని గదుల్లో వందల సంఖ్యలో విద్యార్థులు
- 492మంది విద్యార్థులకు11 మంది ఉపాధ్యాయలు మాత్రమే
- పాఠశాలలో బెంచీలు లేక నేలపైనే కూర్చుంటున్న విద్యార్థులు
- ఆరుబయటనే వంట వార్పు.. పట్టించుకోని విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు
- పాఠశాలకు ప్రహారీగోడ, ముఖ ద్వారం లేదాయే..!!
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన పాఠశాల

2లో



అసంతృప్తిగా నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణం దృశ్యం

# జిల్లాలో విద్య అజెండాతో ముందుకు వెళ్తున్నాం

- ఆకర్స్ సంయమ సేవలు అభినందనీయం
- ఏపిఆర్ఎస్ పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా
- రాబోయే కాలంలో జిల్లాలో మంచి స్పోర్ట్స్ స్టేడియం చూస్తాం
- పిఎంశ్రీ ద్వారా రూ.14కోట్లతో పాఠశాలల అభివృద్ధి
- ఏపిఆర్ఎస్ కాల్వబుగ్గ ఆకర్స్ సంయమ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో



కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపికను అందచేసిన దృశ్యం

### అంత్యక్రియలు చేయాలంటే

# వాగు దాటాల్సిందే..!

2లో



నడుము లోతు నీళ్లల్లో మృతదేహాన్ని మూసుకెళ్తున్న దృశ్యం

# ఈ కష్టాలు ఎన్నాళ్లు..?

- పాలకులు,అధికారులకు పట్టని పరిస్థితి
- ఆపద వస్తే అంతే సంగతులు..!!

2లో



అతి కష్టం మీద వాగు దాటుతున్న వాహనాలు

సూర్య

సోమవారం | 11 ఆగస్టు 2025

# ఓం నమో గురుసార్వభౌమా.. బృందావనవాస

**(మొదటి పేజి తరువాయి)**

బృందావనంకు మహామంగళ హారతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్వారాధనను పురస్కరించుకుని శ్రీ మఠం ప్రాంగణంలో రజత సింహవాహనసేవను భక్తులకు కనులవిందుగా గావించింది.

**శ్రీరంఘం నుండి పట్టువస్త్రాలు సమర్పణ.. :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రాత్సవాల్లో బాగంగా తమిళనాడు ప్రభుత్వం తరుపుణ శ్రీ రంగం శ్రీ రంగనాథ స్వామి దేవాలయం అదికారులు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పణకు తీసుకువచ్చారు. పట్టు వస్త్రాలు తెచ్చిన శ్రీ రంగం అదికారులకు శ్రీ మఠం అధికారులు లాంచనంగా ఆహ్వానం పలికారు. మంత్రాలయంలో బృందావనంలో సజీవుడైన గురు రాఘవేంద్రస్వామి 354వ సప్తరాత్రోత్సవాల్లో బాగంగా తమిళనాడు ప్రభుత్వ ప్రతి ఏటా పట్టు వస్త్రాల సమర్పణ చెయ్యడం ఆనవాయితీ రావడం జరుగుతుందని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు వివరించారు. పట్టువస్త్రాలను పీఠాధిపతులకు అందించగా వాటిని శ్రీ మఠంలో భక్తులకు దర్శం ఇస్తూ గురు రాయలువారి మూల బృందావనానికి సమర్పించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ భక్తుల పాలిట శ్రీ రాఘవేంద్రులు కల్పవృక్షం అయి.. కామదేనువు వలే కాపాడుకుంటారని శ్రీ మఠం పీఠాదిపతులు వివరించారు. నమ్మికొలిచిన వారి కొంగు బంగారంగా శ్రీ మఠం బాసిల్లుతుందన్నారు. శ్రీరంగం అదికారులకు పీఠాదిపతులు ఫల, మంత్ర అక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్ జోష్, సురేష్ కొల్హాపురి, ఏఏఓ మాదవ శెట్టి , అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, అడిషనల్ పిఆంఓ వ్యాసరాజాచార్, ద్వారపాలక ఆనంద, ఎల్‌పి స్వామి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రంగం నుండి పట్టు వస్త్రాలతో వచ్చిన అదికారులు



పట్టు వస్త్రాలను అందుకుంటున్న పీఠాదిపతులు



రజతసింహ వాహన సేవలో మూల రాములు

**భక్తిభావన నింపిన ప్రవచనాలు .. సాంస్కృతిక కార్యక్రమాలు :** శ్రీ మఠంలో శ్రీ రాయలువారిని దర్శించుకునే వచ్చే భక్తులకు సప్తరాత్రోత్సవాల్లో బాగంగా బక్తి బావన నింపే ప్రవచనాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. పూర్వారాధన సందర్భంగా కర్ణాటక రాజదాని బెంటళూరుకు చెందిన విద్వాన్ మద్నూర అందించిన ప్రవచనాలు ఎంతో భక్తులను ఆకట్టుకున్నాయి.. సప్తరాత్రోత్సవాల్లో వివిద కళాబృందాలు చేపట్టిననృత్యాలు పూర్వారాధనలో ఆకట్టుకున్నాయి.

# కంభళదిన్నే జడ్పీ పాఠశాల అస్తవ్యస్థం..!!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదిన్నే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితిఅస్తవ్యస్థంగా మారిందని..పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని పలువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామస్తులు, విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూమారుగా 472మంది విద్యార్థులు తమ విద్యను అభ్యసిస్తున్నారని పాఠశాలలో చాలీచాలని గదుల్లో ఇరుకుఇరుకుగా కుర్చుంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని తెలిపారు. అయితే ఈ పాఠశాలలో 472మంది విద్యార్థులకు బోధన చేసేందుకు 22మంది ఉపాధ్యాయులు ఉండాల్సిఉండగా కేవలం11మంది ఉపాధ్యాయలు మాత్రమే బోధనచేసున్నారని తెలిపారు.దీంతో తమ విద్యాభ్యాసం ఎలా కొనసాగించాలని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కూర్చోడానికి సరిపడే బెంచీలు లేక నేలపైనే కూర్చుంటున్నట్లు తెలిపారు.అలాగే పాఠశాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మరుగుదొడ్లు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు తెలిపారు. గతవైసీపీ ప్రభుత్వంలో ఈ పాఠశాలకు నాడు.. నేడు పథకం కింద దాదాపు రూ.3కోట్లుకు పైగా నిధులు ప్రభుత్వం నుండి మంజూరు అయ్యాయని అయినా..పాఠశాల భవన నిర్మాణం పనులు మాత్రం ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలకు ఏర్పాటు చేయవలసిన కిటికీలు, తలపులు ప్లాస్టింగ్ వంటి పనులు ఇంకా చేయాల్సి ఉన్నాయని,పాఠశాలకు ప్రహరీగోడ, ముఖ ద్వారం కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పాఠశాలకు ప్రహరీగోడ, ముఖ ద్వారం లేనందున విద్యార్థులకు విద్యను అందించే గుడి లాంటి పాఠశాల భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వాపోతున్నారు.పాఠశాల చుట్టూ ప్రహరీగోడలు, ముఖ ద్వారం కూడా లేక పోవడం వలన చీకటి పడగానే మందుబాబులకు అడ్డగామారిందనిఅసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా..? మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. పాఠశాల ల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడిస్తున్నాయి. పాఠశాలలమరమ్మత్తులకు,నూతనంగా నిర్మించడానికి రూ.కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్న పాఠశాలల దుస్థితి మాత్రం మారడం లేదని,పాఠశాలలు అభివృద్ధి చేయలేనప్పుడు పాఠశాలల అభివృద్ధికి ఛైర్మెన్‌ల ఎన్నికలు ఎందుకు..?పరిశీలించడానికి అధికారులెందుకని గామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంతేకాకుండా తమ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరణ :**కంభళదిన్నే జడ్పీ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై మేజర్ న్యూస్ ప్రతినిధి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లప్పను వివరణ కోరగా అందుకు అయన స్పందించి పాఠశాల భవనం అసంపూర్తిగా ఉన్నది వాస్తవమేనని, విద్యార్థులకు గదుల కొరత కూడా ఉందని, అయితే ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయితే భవన నిర్మాణం పనులు కూడా పూర్తి అయ్యే అవకాశం ఉందని అయన సమాధానం ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాల మరమ్మత్తులకు నాడు.. నేడు కింద దాదాపు రూ.3 కోట్లు విడుదల అయినట్లు సమాచారం. మరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిధులు మంజూరు కావాలని చెప్పడంఆశ్చర్యార్థకం..గతప్రభుత్వ హయాంలో విడుదలైన నిధులు పాఠశాలను అసంతృప్తిగా నిర్మించడానికే సరిపడ్డాయా..?అన్నది ప్రశ్నార్థకం..!!

# అంత్యక్రియలు చేయాలంటే వాగు దాటాల్సిందే ..!

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజలకు కనీస సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి.ఆళ్లగడ్డ మండలం జి. జంబుల దిన్నె గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించాలంటే ఉధృతంగా ప్రవహిస్తున్న వకులానది దాటాల్సిందే. గ్రామానికి చెందిన షాజహాన్ అనే యువకుడు శనివారం సాయంత్రం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయి చనిపోయాడు. ఆదివారం ఆ యువకుడి అంత్యక్రియలు నిర్వహించాలంటే గ్రామంలో కనీసం స్మశానం సౌకర్యం కూడా లేకపోవడంతో యువకుడి శవపేటికలో పెట్టుకుని ఉధృతంగా ప్రవహించే నదిని దాటి అవతలకు వెళ్లాల్సి వచ్చింది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్య తీసుకొని గ్రామంలో మహమ్మదీయులకు స్మశాన వాటిక సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈ కష్టాలు ఎన్నాళ్లు..?

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు, అధికారులు మారుతున్నారు. మాట ఇస్తున్నారే కానీ మాట నిలబెట్టుకున్న పాలకులు లేరు, అధికారులు లేరు అని దాదాపు 10 గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నారాయణాపురం-జిసి పాలెం గ్రామాల మధ్య మద్దిలేరువాగు ఉంది. ఈ వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎక్కడున్న వారు అక్కడ ఉండాల్సిందే. ఆసుపత్రికి వెళ్లాలన్నా, వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లాలన్నా దాదాపు 10 కిలో మీటర్లు తిరిగి వెళ్లాల్సిందే. ఏదైనా అత్యవసర ఆపద వస్తే అంతే సంగతులు. ఎంతో మంది నాయకులు వస్తున్నారు. మాట ఇస్తున్నారే తప్ప నెరవేర్చిన ఘనత ఎవరికి లేదు. ఈ వాగు దాటి రెండు చెంచు దాదాపు ఐదు గ్రామాల ప్రజలు ఆరోగ్య కేంద్రానికి వైద్య చికిత్సల నిమిత్తం వస్తూ ఉంటారు. కానీ వర్షాకాలంలో మాత్రం ఆ వాగును చూసి భయపడి దాదాపు 10 కిలో మీటర్లు తిరిగి ఆసుపత్రికి చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో ఈ వాగును దాటాలని వెళ్లి చాలా మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఈ రెండు గ్రామాల మధ్యన ఉన్న వాగుపై వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

# జిల్లాలో విద్య అజెండాతో ముందుకు వెళ్తున్నాం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో విద్యా అజెండాతోనే ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాల్వ ఏపిఆర్ఎస్ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు, 1993-99 బ్యాచ్ ఆకర్స్ సంయమలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఏపి గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ మస్తాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఉపాధ్యాయుల కొరతను వారి ముందు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు విద్య ఆధారమని ప్రతిఒక్క విద్యార్థి విద్యపైన శ్రద్ధ పెట్టి చదవాలని విద్య అభివృద్ధి అజెండాతో ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి చాలా కార్యక్రమాలు చేపట్టామని పిఎంశ్రీ ద్వారా రూ.14కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, కెజీబివి పాఠశాలలకు ఏడాది కాలంలో రూ.12కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లను ఏడాది కాలంలో రూ.8కోట్లతో మరమత్తు పనులు 90శాతం పూర్తి చేశామన్నారు. బిసి వెల్ఫేర్ హాస్టళ్లకు ఎంపి నిధులు రూ.1కోటి, డిఎంహెచ్ ద్వారా రూ.50లక్షలతో మరమత్తులు చేయిస్తున్నామని ఇంకా బిసి హాస్టళ్లను అభివృద్ధి చేసేవిధంగా ముందుకెళ్తున్నామన్నారు. అలాగే ఓర్వకల్లు మండలంలో ఉన్న పరిశ్రమలు గ్రీన్‌కో కంపెనీ రూ.4కోట్లతో టిడ్కో హౌస్ దగ్గర ఇంటర్నేషనల్ స్టేడియం నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ స్టేడియంలో వివిధ రకాల క్రీడాకారులతో పాటు ఉత్తమ 40మంది క్రీడాకారులకు వసతులతో పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్టేడియం 8నెలల్లోనే పూర్తయి కర్నూలులో రాబోయే కాలంలో మంచి స్పోర్ట్స్ స్టేడియంను చూస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ కోసం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు రూ.15కోట్లతో 150 పడకలతో ఒక ఎకరాలో నిర్మాణం చేపట్టేందుకు ముందుకొచ్చిందని అందుకు హెల్త్ మినిస్టర్ అప్రువల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఏపిఆర్ఎస్ గురుకుల పాఠశాల బ్యాక్‌సైడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.60లక్షలు మంజూరు చేయడం జరిగిందని త్వరలో ఎమ్మెల్యే ద్వారా భూమిపూజ చేస్తామని తెలిపారు. రూ.26లక్షలతో సోలార్ రూపు ఏర్పాటు చేయడం జరిగిందని నెట్ కేఫ్ ఎండి కమలాకర్ ముందుకు వచ్చారన్నారు. అదేవిధంగా అల్యూమినియం ఆకర్షణ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని, అల్యూమినియం అయినా ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నేటి విద్యార్థులు పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి సహాయం చేసే వారికి ముందుండాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేయడానికి ముందుంటానన్నారు. జిల్లాలో 60వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని వీటిలో 28వేల కుటుంబాలకు 8000మంది మార్గదర్శకులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. తనతో పాటు చదువుకున్న పూర్వ స్నేహితులను సీనియర్లను, జూనియర్లను కలుసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం ఆకర్స్ ఆద్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆకర్ష ఆద్వర్యంలో కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్, డిఈఓలు బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ విద్యాసాగర్, ఆకర్ష సంయమ అల్యూమినియం గ్రూపు సభ్యులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు




మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

# రైతుల అభివృద్దే మా లక్ష్యం...
## – శివశక్తి సంస్థ సీఈఓ

**ఆదోని, మేజర్ న్యూస్ :** రైతుల అభివృద్ధితోపాటు అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందించడమే తమ కంపెనీ లక్ష్యమని సీఈఓ నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో నూతన స్టోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీఈఓతోపాటు శివ నగర్ రాజేష్, అయ్యప్పస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ గత 29 సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రీయ, జీవన ఎరువులు మరియు ఆగ్రోకెమికల్స్‌లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ, రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్. ఆదోనిలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్‌ను ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశ్యం ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయంపై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు చాలా అభ్యుదయంగా, నూతన టెక్నాలజీ అవలంభించడంలో ముందు ఉంటారని, ఈ పరిసరాల గ్రామాల్లో



సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ నరసింహారావు

హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని, అలాగే మా సంస్థ కూడ నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తామని శివశక్తి గ్రూప్ కంపెనీస్ సీఈఓ నరసింహారావు తెలియజేశారు. శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుష్కల్ ఆగ్రోటెక్ సిబ్బంది రైతులు అందుబాటులో ఉంటారు. రైతులు పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని స్టోర్స్ రీజినల్ మేనేజర్ అయ్యప్పస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లేట్ ప్రారంభోత్సవంలో కంపెనీ, ఆదోని స్టోర్ మేనేజర్ షబ్బీర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమార్కెండేయస్వామి ఉజ్వాలసేవ



స్వామివారికి ఉజ్వలసేవను చేపట్టిన భక్తులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీమార్కెండేయస్వామి శ్రావణమాస ఉత్సవాలు మూడురోజులుపాటు కొనసాగడం జరుగుతుంది. శనివారం స్వామివారికి తుంగభద్రనది జలాలతో జలాభిషేకంను చేపట్టారు. అలాగే ఆదివారం ఆలయ అర్చకులు వీరేష్‌స్వామి, వేదపండితులు వేంకటేష్‌స్వామి, రామచంద్రశాస్త్రి ఆధ్వర్యంలో జలాభిషేకం, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, వెండికవచ అలంకరణ, మహామంగళారతి వంటి పూజలు నిర్వహించారు. అలాగే గోమాతపూజ, గణపతి, నవగ్రహాలు వంటి పూజలును నిర్వహించడం జరిగింది. పద్మశాలి కులబాంధవుల దైవమైన మార్కెండేయస్వామి ఉజ్వలసేవ కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ బృందం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం స్వామివారి రథోత్సవం చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.

# సామాన్య కార్యకర్త వివాహంలో టీడీపీ నాయకుల సందడి..

## – వివాహా వేడుకల్లో ఎంపి, కార్పొరేషన్ ఛైర్మన్లు, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠ శివ ప్రసాద్,జ్యోతి



వివాహా వేడుకల్లో కర్నూలు ఎంపి



వివాహా వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠ శివప్రసాద్‌జ్యోతి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం సామాన్య కార్యకర్త పెళ్లిలో టీడీపీ నాయకుల సందడి నెలకొంది. ఆస్పరి మండలం అట్టేకల్లు గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్త రాజశేఖర్ తమ్ముడి వివాహా వేడుకల్లో కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివ ప్రసాద్ జ్యోతి, వాల్మీకి, కురువ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్లు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాన్వి దేవేంద్రప్ప పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, సామాన్య కార్యకర్తలైన వారి ఆహ్వానం మేరకు కష్టసుఖాల్లో, సంబరాల్లో తెలుగుదేశం పార్టీ తరఫున మేము ప్రాతినిధ్యం వహిస్తున్నాం కాబట్టి వారి పిలుపుమేరకు వివాహా వేడుకల్లో పాల్గొన్నామని, ఆనందంలోను, సంతోషంలోను, సుఖదుఃఖాల్లో వారి వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. ఆస్పరి మండలం మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్ పిలుపుమేరకు ఒక సామాన్య కార్యకర్త వివాహా వేడుకల్లో పాల్గొనడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి సభ్యులందరూ కూడ సుఖదుఃఖాలను వారివెంట ఉంటామన్నారు. పార్టీ కార్యకర్తలకు అన్నివేళలుగా అండగా ఉంటాం. వారి ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముందుంటామన్నారు. వారికి ఏ సమస్య వచ్చిన టీడీపీ కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని, వారికి అన్నివిధాలుగా సహాయ సహాకారాలు అందిస్తామని వైకుంఠ శివ ప్రసాద్ జ్యోతి హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో మాజీ జెడ్పిటీసీ ఉచ్చీరప్ప, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, టీడీపీ మండల కన్వీనర్లు పర్మారెడ్డి, విజయభాస్కర్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సాలీసాబ్, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్లు గోవిందప్ప, కె. సంజన్న, టీడీపీ నాయకులు కృష్ణమోహన్, సోమలింగ యాదవ్, కృష్ణమూర్తి యాదవ్, గోపాల్, సుదర్శన్, ముత్తుకూరు మల్లికార్జున, శివారెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసులు, యాగంటి కృష్ణయాదవ్, పారిశ్రామికవేత్త ఈరన్న, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కామన్‌దొడ్డిలో కార్డెన్ అండ్ సెర్చ్



**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కామన్‌దొడ్డి గ్రామంలో పోలీసులు కార్డన్ సర్చ్ ఆపరేషన్ ఆదివారం తెల్లవారుజామున చేపట్టారు. ఈ సర్చ్‌ను యస్‌పి ఆదేశాల మేరకు సిఐ మంజునాథ్, యస్ఐ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. రౌడీషీటర్ల నివాసాలను, నేరచరిత్ర, అనుమానస్పద వ్యక్తులు ఇళ్ళల్లో సోదా చేపట్టారు. అలాగే సైబర్ నేరాలు, అనుమానస్పద లింక్‌లు, లోన్‌లపై యాప్‌లు మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలు, మద్యంతాగి బైక్ నడపడం మైనర్‌లకు బైక్‌లు, కార్లు, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైన్స్, ఇన్సూరెన్స్‌లతోపాటు ఆత్మహత్యలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పియస్ఐ ఈశ్వర్‌రావు, ఏయస్ఐ తిరుమల్‌నాయక్, హెడ్‌కానిస్టేబుళ్ళు మల్లికార్జున, స్వామి, గిరీష్, వరప్రసాద్, రమేష్‌బాబు, కానిస్టేబుళ్ళు, మునిస్వామి, సాలమ్‌వలి పాల్గొన్నారు.

# సిఎం ఇచ్చిన మాటను నెరవేర్చాలి
## – మండల కో..ఆప్షన్ మెంబర్ రసూల్



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఆనాడు బాదుడే... బాదుడు కార్యక్రమానికి మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి విచ్చేసిన ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు జలదుర్గం గ్రామాన్ని మండలంగా చేస్తామనీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని మండల కో ఆప్షన్ మెంబర్ జలదుర్గం రసూల్ ఆదివారం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి తగిన జనాభా మరియు అన్ని సౌకర్యాలు, అన్ని వసతులు ఉన్నాయంటూ అధికారులకు గుర్తుచేశారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్‌లో నారా చంద్రబాబునాయుడు జలదుర్గంను మండలంగా చేస్తామని ప్రచారంలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి హామి ఇచ్చారని గుర్తుచేశారు. రేపు జలదుర్గం గ్రామంలో అన్ని రాజకీయ పార్టీలతో కలిసి మండలం కొరకు సంతకాల సేకరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీసి మద్దయ్య, మాసుం, నెల్లూరి నాగరాజు, బషీర్, రజాక్‌లు పాల్గొన్నారు.

# హొళగుందలో పోలీసు కవాతు



హొళగుందలో కవాతు చేస్తున్న పోలీసులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** శాంతిభద్రత లకు విఘాతం కలగకుండా గ్రామాల్లో పండుగలను ప్రశాతంగా నిర్వహించి ప్రజలు ప్రశాతం వాతవరణంలో మెలగాలని చెబుతు ఆదివారం పోలీసు కవాతు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు పత్తికొండ డిఎస్పీ బావిగడ్డ వెంటరామయ్య పర్యవేక్షణంలో ఆలూరు సిఐ రవిశంకరరెడ్డి,ఆలూరు ఎస్ఐ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వార హొళగుందలో డప్పులను కొడుతు పలు వీధుల్లో పోలీసు కవాతు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనల్ సున్నిత ప్రాంతంగా గుర్తించడంతో వినాయక చవతి పండుగ ముందుగానే గ్రామంలో పోలీసు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మా ట్లాడుతు ప్రజలు ప్రశాతం వాతవరణంలో మెలగి వచ్చే వినాయక చవతి ఇతర పండుగలను కలిసికట్టుగా ప్రశాతంగా జరుపుకోవాలని తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 12న థ్యాంక్యూ సిఎం సార్‌ను
## జయప్రదం చేద్దాం – పాలకవీటి విజయ కుమార్



మాట్లాడుతున్న విజయ కుమార్

**కర్నూలు రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 12న థ్యాంక్యూ సిఎం సార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆదివారం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర నాయిబ్రాహ్మణు లకు సెలూన్ షాపులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేశారన్నారు. అందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14నియోజకవర్గాల్లో నాయీ బ్రాహ్మణ అధ్యక్షులు, సంఘం పెద్దలు ఐక్యమత్యంగా మేళతాళాలతో ఘనంగా సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి సెలూన్ షాపుల నందు పాలాభిషేకం చేయాలని ఆయన కోరారు.

# వైసిపి గ్రామ కమిటీ ఎన్నిక



గ్రామ కమిటీని ఎన్నుకున్న మోహన్‌బాబు, నెహామ్యా

**కర్నూలు రూరల్, మేజర్ న్యూస్ :** కలిసొద్దాం కార్యకర్తను కార్యక్రమంలో భాగంగా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం బి తాండ్రపాడు వైసిపి గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కుడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు ఇంచార్జ్ డా. ఆదిమూలపు సతీష్‌ల ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ పేరపోగు మోహన్‌బాబు, కర్నూలు మండల వైస్ ఎంపిపి నెహామ్యాలు బి తాండ్రపాడు గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలను కలిశారు. అందరి సమక్షంలో వైసిపి గ్రామ కమిటీని వేయడం జరిగింది. బి తాండ్రపాడు గ్రామ అధ్యక్షులుగా చిన్న మద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా బోయ చంద్ర, సభ్యులుగా సలీం, రామస్వామి రెడ్డి, కె జయరాముడు, బషీర్, జి ఆనంద్, సాదిక్ బోయ శ్రీను, బోయ మద్దయ్య, చాంద్ బాషా, కె మనోహర్, శ్రీరామ్, బోయ మద్దిలేటి, మధుసూదన్‌గౌడ్, వనమూలయ్య, గిడ్డయ్య, సులేమాన్, బోయ రాజేష్, జి లింగస్వామి, జాఫర్, మున్నా ఖాన్, జి నరేష్‌లను గ్రామ కమిటీగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీల ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్‌లకు సంసిద్ధంగా ఉండాలని వైసిపి పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పేద, డ్రాప్ ఔట్ అనాధ పిల్లలు అందించేందుకు పిల్లలకు ఆశాజ్యోతి కేజీబీవీ స్కూల్ అని బడుగు బలహీన వర్గాల కోసం కస్తూర్బా గాంధీబాలికల పిల్లలకు వరంగా మారాయి విద్యాలయం 2004లో ఆగస్టులో 14వ తేదిన దేశం మొత్తం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది విద్యా పరంగా వెనుకబడిన షెడ్యూల్ తెగల లకు దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలను బాలికలకు ఈ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అప్పటి నుండి ఇప్పటి వరకు మిడుతురు కేజీబీవీలో పిల్లలకు స్కూలు పరిసరాలు ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఆంగ్ల తెలుగు మధ్యమాలలో బోధన ఇలా ఎన్నో సౌకర్యాలలో కార్పొరేట్ విద్యాసంస్థలకు తలపించే విధంగా ఈ పాఠశాలలు ఉన్నాయని టీచర్లు పిల్లలకు మంచి విద్యాభ్యాసం అందిస్తూ ముందుకు సాగుతుందని, స్కూల్లో అడ్మిషన్లకు పోటీ పడుతున్నారని ప్రిన్సిపల్ బి.విజయలక్ష్మి అన్నారు.

# పేద పిల్లల ఆశాజ్యోతి కేజీబీవీ స్కూల్

## బాలికల చదువే భవితకు వెలుగు.. ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ



ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ

**పేద బాలికలకు కేజీబీవీ ఒక వరం :** చదవాలని ఆసక్తి ,పరిస్థితులు అనుకూలించక కొందరికి ఆర్థిక స్తోమతలను లేక మరికొందరు తల్లిదండ్రులు చనిపోయి అనాధ పిల్లలుగా ఉంటూ ఎంతోమందికి గ్రామాల్లో బాలికలు చదువుకు దూరమయ్యారు. అలాంటివి వారు చదువు కొనసాగించే ఎందుకు తీసుకొచ్చారు.2008లో కేజీబీవీలను అమల్లోకి తీసుకొచ్చారు

**సకల వసతులు :** కేజీబీవీలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, పిఈటి అధ్యాపకులు వాచ్మెన్‌లో వంట వారు ఇలా ప్రతి ఒక్కరూ మహిళలు మాత్రమే ఉంటారు. విద్యతోపాటు, ఉచిత భోజన వసతి, పౌష్టికాహారం యూనిఫామ్, బుక్స్ యోగా శిక్షణతో పాటు కరాటే, ఇంగ్లీష్ గ్రూప్ డిస్కషన్, డాన్స్ కల్చరల్ ప్రోగ్రామ్స్ చిత్రలేఖనం, స్వయం ఉపాధి కోర్సులు కంప్యూటర్ విద్య, డిజిటల్ ఎడ్యుకేషన్ బాలిక సాధికారికత తదితర శిక్షణతో పాటు, విద్యా శక్తి విజయపతం ముందుచూపు పాల్ ల్యాబ్స్ స్కౌట్ అండ్ గైడ్స్ వాటితో పాటు శిక్షణ తో అవగాహనకల్పిస్తారు, ముఖ్యంగా తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇక్కడే అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరమైన ,హెల్త్ హైజిన్ కిట్ శానిటరీ నాప్కిన్స్ ,హెల్త్ చెకప్ ,ఐరన్ టాబ్లెట్స్,అందజేస్తారు ఈ పాఠశాలలో విద్యార్థినిలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు స్పోర్ట్స్ విభాగంలో ఎన్నో బహుమతులు గెలుచుకున్నారు అంతేకాకుండా ఈ యొక్క స్కూల్ పరిసర ప్రాంతాలను మరియు యోగా , సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్ అన్ని రంగాల్లో ముందంజలో ఉండి సోషల్ మీడియాలో కూడా అప్లోడ్ చేశారు దీనికి మంచి స్పందన లభించిందని కేజీబీవీ ప్రిన్సిపల్ బి. విజయలక్ష్మి అన్నారు ఆమె మాట్లాడుతూ ఈ యొక్క స్కూలు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి లో మంచి ఫలితాల కోసం ప్రయత్నం చేస్తామని ఆమె తెలియజేశారు.



# సహకార సంఘం అధ్యక్షులుగా సీమ సుధాకర్‌రెడ్డి



ఎన్నికైన సీమ సుధాకర్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామ సహకార సంఘం అధ్యక్షుడిగా సీమ సుధాకర్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మల ఆశీర్వాదంతో హుస్సేనాపురం గ్రామ సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, రైతులకు, ప్రజలకు అండగా ఉంటానని ఆయన అన్నారు. 2005 నుండి సింగిల్ విండో అధ్యక్షుడిగా కొనసాగానని, అదేవిధంగా కర్నూలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్‌గా కూడా తాను విధులు నిర్వహించానని, తాను సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో టర్నోవర్ రెండు లక్షలు ఉండగా ప్రస్తుతం అది రూ. 23కోట్లకు చేరిందని గుర్తుచేశారు.

# దేవరగట్టులో పోటెత్తిన భక్తజనం

## – మాళమల్లేశ్వరస్వామికి పూజలు జరిపించిన టీడీపీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ..వర్షం కోసం భక్తులు ప్రార్థన





**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి ప్రసిద్ధ దేవాలయంలో ఆదివారం భక్తులు పోటేత్తారు.శ్రావణమాసం మూడవ ఆదివారం కావడం అందులో స్వామి వారి ప్రియమైన వారం కావడంతో భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామి,అమ్మ వారికి ప్రత్యేకంగా పూజలు జరిపించారు.టీడీపీ ఆలూరు తాలూకా ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ,తనయుడు యువ నేత గిరిమల్లేశ్‌గౌడలు ఇంటి దేవుళ్ళు కావడంతో మాళమ్మ,మల్లేశ్వరస్వామిలకు ప్రత్యేకంగా పూజలు జరిపించారు.పూజా కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరైయ్యారు.వచ్చిన వారికి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.దేవరగట్టు దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.బీరప్పడోళ్ళుకు గోరవయ్యలు,భక్తులు నృత్యాలు చేశారు.నెరణికి, నెరణికితాండ,కొత్తపేట గ్రామాలకు చెందిన భక్తులు కొన్ని కార్తెలకు వర్షాలను కురిపించాలని దేవుళ్ళుకు పూలను అలంకరించి ప్రార్థించారు. మాళమల్లేశ్వరస్వామి వరం ఇస్తే కచ్చితంగా నెరవేరుతుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# అదమా ఇండియా రైతుల అవగాహన సదస్సు



**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :**నంద్యాల పట్టణంలో ఆదమా ఇండియా వారు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా అదమా ఇండియా వారు ఒక నూతన అధునాతన టెక్నాలజీతో కస్టోడియ ప్రైమ్ అయిన ఒక అద్భుతమైన శిలీంద్రనాశిని రైతుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదమా ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ క్రాప్ మేనేజర్ శాంతిలత ఆధ్వర్యంలో కొనసాగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతాంగానికి చాలా ముఖ్యమైన ప్రొడక్ట్‌ను అందించిన ఈ కంపెనీ మరికొత్త రూపంలో ఈ కస్టోడియ ప్రైమ్ తీసుకునిరావడం జరిగింది. జనరల్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అనతి కాలంలోనే అదమా కంపెనీని అగ్రగామిగా చేసిన రైతులకు, డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. శాంతిలత మాట్లాడుతూ రైతాంగానికి అనే విధాలుగా ఉపయోగపడుతూ ఈ అదమా కంపెనీ ముందుకు తీసుకుని వెళ్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సుమారుగా వెయ్యి మందికి పైగా రావడం జరిగింది. ఈకార్యక్రమానికి శేషాద్రిరెడ్డి, నాగేశ్వరరావు, శివకుమార్‌రెడ్డి, మద్దిలేటి విజయవంతమైనందుకు ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరు సొసైటీ ఛైర్మెన్‌గా షాబుద్దీన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా షాబుద్దీన్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజవర్గంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటిల త్రిసభ్య కమిటి నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసింది. ఇందులో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు సహకార సొసైటీ ఛైర్మెన్‌గా టిడిపి సీనియర్ నాయకులు షాబుద్దీన్‌ను ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో సొసైటి ఛైర్మన్‌గా ఎమ్మెల్యే తన పేరును ఎన్నిక చేయడం హర్షనీయమని అయన ఎల్లవేళల రుణపడి ఉంటాని అన్నారు. అన్ని వేళల రైతులకు అండగా ఉండి రైతుల అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డాకు ప్రత్యేక కృతజ్ఞాతాభివందనాలు తెలిపారు.

# దొంగ అరెస్టు రిమాండ్

## – 16తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న గున్న అంజిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ బాబుప్రసాద్ మాట్లాడుతూ ఫోర్త్ టౌన్ స్టేషన్ పరిధిలో ఆర్‌టిసి బస్టాండ్ నందు జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్‌లపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పలు కేసులు నమోదు కాగా వీటిపై దర్యాప్తును కొనసాగించినట్లు తెలిపారు. డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో 4వ పట్టణ సిఐ విక్రమ సింహ ఆద్వర్యంలో ఎస్ఐలు మోహన్ కిషోర్, చంద్ర శేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎస్ఎ ఖాద్రి, ఎస్ షాకీర్, కానిస్టేబుల్‌లు ఎల్లా శివుడు, సుబ్బరాయుడు, లక్ష్మణ్‌నాయక్‌లు ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టి నిందితుడు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామంలోని రాములవారి వీధికి చెందిన గున్న అంజిగా గుర్తించి పట్టుకోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు సిద్దాపురం, నంద్యాల తదితర ప్రాంతాల్లో మాటు వేసి ముద్దాయి గున్న అంజిని ఆదివారం నంద్యాల టౌన్ నూనె పల్లి నందు అరెస్టు చేసి అతని వద్ద నుండి పై కేసుకు సంబంధించి సుమారు 16తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. సంబంధిత యజమానులకు బంగారు ఆభరణాలను కోర్టు ద్వారా అప్పగించడం జరుగుతుందని డిఎస్పీ పేర్కొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కౌన్సిలింగ్ ఇస్తున్న ఫోర్త్ టౌన్ సిఐ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న త్రీటౌన్ సిఐ

# కాంగ్రెస్‌ది కుటుంబ పాలన.. భాజాపాది బడుగుల పాలన

- 78 ఎనిమిదేళ్ల భారతావని
  11 ఏళ్లభాజాపా పాలనలోనే అభివృద్ధి
- 47 ఏళ్లునెహ్రు కుటుంబం
  దేశానికి చెసింది శూన్యం
- విశ్వ తిరంగ్ ప్యార్ లో భాజాపా నేతలు


ముువ్వన్నె జెండాతో ప్రదర్శిస్తున్న దృష్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 78 ఏళ్ల స్వాతంత్ర భారతదేశాన్ని కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి చెందకుండా కుటుంబపాలన చేపట్టారని, వారి కుటుంబ వృద్ధి తప్ప పేదల బతుకులు మార్చిన పాపాన పోలేదంటూ అదే భాజాపా అధికారంలోకి వచ్చాక బిసి ప్రదానమంత్రి నరేంద్ర మోడి సారధ్యంలో అభివృద్ధి అనేది పరుగులు పెడుతుందంటూ భాజాపా నాయకులు జిల్లా అధ్యక్షులు ఏ.రామకృష్ణ, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, హైకోర్టు సీనియర్ న్యాయవాధి బి. పురుషోత్తంరెడ్డి, దయాసాగర్, గురుదేశాయి పేర్కోన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో విశ్వతిరంగ్ ప్యార శోభాయాత్ర కార్యక్రమంలో భారి ఎత్తున మువన్నెల జెండాను పుర వీదుల్లో శివ సర్కిల్ నుండి వైఎస్ఆర్ కడలి మీదుగా త్రీవర్ణ పతాకం ప్రదర్శన చేపట్టారు. అంతకు ముందు విశాల గార్డెన్‌లో ఎమ్మెల్యే పార్థసారథితో పాటు నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన షభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆఘుష్టు 15 వతేదిన స్వాతంత్రం వస్తే నాటి నుండి 47 ఏళ్లు పాలించినా దేశపురోగమణం గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. కుటుంబం బాగుంటే దేశం బాగుంటుందనే సంకల్పంతో కాంగ్రెస్ పాలన అందించి దేశ అభివృద్ధి చాలా వెనుకబడి పోయేలా చేసిందన్నారు. భాజాపా అధికారం కొనసాగించిన 11 ఏళ్లలోనే దేశం అభివృద్ది మంత్రం జపిస్తూ ముందుకు పోవడమే కాక , పేదల సంక్షేమం, దేశ అభివృద్ధి అనే రెండు సిద్దాంతాలు భుజానకు వేసుకున్న పార్టీ భాజాపా అన్నది స్పష్టం అయ్యిందన్నారు. ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుని 140 కోట్ల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన అందించిన ఘనత భాజాపాకే దక్కుతుందన్నారు. హర్ ఘర్ తిరంగ్ ప్యార అనే కార్యక్రమంలో ఇంత మండి స్వచ్చందంగా తరలిరావడం చూస్తే భారతదేశ ప్రజలకు ఉన్న దేశభక్తిని చాటుకున్నారన్నారు. అలాగే ప్రతి భారతదేశ ఫౌరుడు తన ఇంటిపై దేవ భక్తిని చాటుతూ త్రివర్ణ పథకాన్ని ఎగరెయ్యాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జనసేన నాయకులు కరణం రవికుమార్, భాజాపా నాయకులు విట్టా రమేష్, ఒకాల రెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టప్ప, విశ్వహిందూపరిషత్ నాయకులు పాల్గొన్నారు.

# 12 నంది అవార్డుల రచయిత పల్లేటి


పల్లేటి కులశేఖర్‌కు నివాళులర్పిస్తున్న పత్తి ఓబులయ్య తదితరులు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ఆధునిక పద్యానాటకంలో రచయిత పల్లేటి కులశేఖర్‌కు వ్యక్తిగతంగా 12నంది అవార్డులతో పాటు ఆయన రచించిన నాటకాలకు 86 అవార్డులు వచ్చాయని ఇది తెలుగు పద్యనాటక రంగానికి గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీజీవి కళాక్షేత్రంలో పద్యనాటక రచయిత పల్లేటి కులశేఖర్ ప్రథమ వర్ధంతి అధ్యక్షులు పత్తి ఓబులయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ఒక టీజీవి కళాక్షేత్రానికి ఆయన రచించిన నాటకాల్లో 35నంది అవార్డులు వచ్చాయని ఆస్థాన కవిగా పేరుగాంచారని తెలిపారు. ఆయన మరణం నాటక రంగానికి తీరని లోటు అన్నారు. అనంతరం అన్నాచెల్లెలు అనుబంధాన్ని వివరించే రక్తసంబంధం సినిమాను ప్రదర్శించారు. ఇందులో ఎన్‌టి రామారావు, సావిత్రి, దేవిక, కాంతారావు తదితరులు నటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సి యాగంటి ఈశ్వరప్ప, కళాకారులు జివి శ్రీనివాస్ రెడ్డి, పి రాజారత్నం, గాండ్ల లక్ష్మన్న, కదిరి రమేష్, కెవి రమణ, పిపి గురుమూర్తి, లక్ష్మీకాంతరావు, క్రిస్టఫర్, మద్దయ్య, సి నవీన్ కుమార్ చౌదరి, శామ్యూల్, హార్మోనిస్టు బాలరాముడు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పున్నమి ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిపిఐ 24వ జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా కామ్రేడు గిడ్డయ్య, సహాయ కార్యదర్శులుగా మునెప్ప, నక్కి లెనిన్ బాబుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా జగన్నాథం, నబీరసూల్, మద్దిలేటి శెట్టి, రాజాసాహెబ్, రామకృష్ణారెడ్డి, లలితమ్మ, శ్రావణిరెడ్డి, పంపన్నగౌడ్, భాస్కర్ యాదవ్, జి చంద్రశేఖర్, రంగన్న, విరుపాక్షి, కారుమంచి సుదర్శనం, కె శ్రీనివాసులు, బి రాజు, 65మంది జిల్లా సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రకటించారు.

# గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కమిటీలో నంద్యాల వాసులు


ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డా.రామకృష్ణా రెడ్డి



రాష్ట్ర కార్యవర్గం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గత కొన్నేళ్లుగా గణేష్ ఉత్సవాల నిర్వహణలో, సమన్వయంలో రాష్ట్ర స్థాయిలో ఉన్న గందరగోళాన్ని తొలగిస్తూ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర స్థాయి నూతన కమిటి నియామకం జరిగింది. విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉత్సవ సమితిలో ఉపాధ్యక్షులుగా నంద్యాల నుంచి రామకృష్ణా విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బేతంచెర్లకు చెందిన బుగ్గన చంద్రమౌలీశ్వర్ రెడ్డిలను నియమించినట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటి ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును త్వరలో కలిసి గణేష్ మండప నిర్వాహకులకు సరైన సూచనలు, సహకారాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని శాఖలకు మార్గదర్శకాలు చేసేలా ప్రయత్నాలు చేస్తామని డా.రామకృష్ణా రెడ్డి తెలిపారు.

# అన్నా, చెల్లెల అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్



ఎమ్మెల్యేలు కెఈ శ్యాంకుమార్, పార్థసారథి, బిజెపి అధ్యక్షులు రామకృష్ణలకు రాఖీలు కడుతున్న మాలతి

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** అన్నా, చెల్లెల అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్ అని బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గొందిపల్లె మాలతీ అన్నారు. ఆదివారం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంసలకు మాలతీ రాఖీలు కట్టారు. ఈ సం దర్బంగా ఆమె మాట్లాడుతూ సోదర సోదరీమణుల మధ్య ఆప్యాయత అనురాగాలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమం కోసం పెద్దపీత వేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలకు ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం స్వాగతి స్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.

# కొత్తూరు సుబ్బరాయుడికి 10 గ్రా.ల బంగారు పడిగె విరాళం

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** పాణ్యం మండంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వారికి భక్తులు 10 గ్రా. బంగారు పడిగెను విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. బనగానపల్లె పట్టణానికి చెందిన నవీన్ కుమార్, గీత దంపతుల కుమారుడు, కుమార్తె, రియాన్స్, రోహణ్‌లకు స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 10 గ్రా. బంగారు నాగపడిగెను విరాళంగా అందజేశారు. పడిగె విలువ సుమారు రూ. 1 లక్ష ఉంటుందని తెలిపారు. వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి, సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


బంగారు పడిగెను ఈఓకు అందజేస్తున్న భక్తులు

# యువత స్వశక్తితో వ్యాపార రంగాల్లో రాణించాలి

**- టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్- నంద్యాల వ్యాపార రంగంలో దూసుకెళ్తుంది- ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి**


ఫుడ్‌కోర్ట్‌ను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** యువత స్వశక్తితో వ్యాపార రంగాల్లో రాణించాలని అలాగే నంద్యాల వ్యాపార రంగంలో ముందంజలో ఉందని టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో రాయల్ ఫుడ్‌కోర్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారాల్లో నమ్మకం, నాణ్యత ముఖ్యమని అన్నారు. రుచి, నాణ్యత, నమ్మకంతో కస్టమర్లను ఆకర్షించాలని అన్నారు. శివకృష్ణ, బాలకృష్ణ, గురుప్రసాద్, మధన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్‌కోర్ట్ ప్రజల అభిరుచికి తగ్గట్లుగా ఉందన్నారు. యువకులు ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ తోటి వారికి ఉపాధి కల్పించే విధంగా రాయల్ ఫుడ్‌కోర్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చక్కటి వాతావరణం, విశాలమైన ఫుడ్‌కోర్ట్ అందరికి ఉపయోగపడుతుందన్నారు. రుచి, నాణ్యతలో రాజీపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమశేఖర్, చంద్రశేఖర్, వేణు, వెంకటేశ్వర్లు, కవిత, శ్రీలత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# 13న తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం శ్రీహర్ష ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 13న ఉదయం కొండారెడ్డి బురుజు వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, రక్తం ఇవ్వడానికి ఆసక్తి కలిగిన వారు 7993991234ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అటు సమాజానికి, ఇటు శరీరానికి ప్రయోజనాలు లభిస్తాయన్నారు. రక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎటువంటి హానీ ఉండదని, పైగా చాలా ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. దేశంలో సరైన సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో తలసేమియా వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారన్నారు. అలాంటి వారికి రక్తదానం చేస్తే ఒక నిండు ప్రాణం కాపాడినవారు అవుతామన్నారు.

# ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు అలుసా

**మండల్ మీట్‌లో అధికారులపై ధ్వజం**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రజా ప్రతినిధుల ంటే ప్రభుత్వ అధికారులకు లెక్కా జమా లేదని, ఏన్ని సార్లు మోర పెట్టుకున్న పనులు చేయడం లేదని పెద్ద భోదనం వైఎస్సార్సిపి ఎంపీటిసి సభ్యుడు నరసింహుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చాగలమర్రి మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో, ఎపీపీ వీర భద్రుడు అధ్యక్షత ఆదివారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్వీపర్గా విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మృతి చెందిన ఓబులేసుకు ఆత్మకు శాంతి కలగాలని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం కదిరిపురం తాండ గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మీ బాయి సభలో మాట్లాడుతూ కదిరిపురం తాండలో 559 సర్వే నెంబరులో 4 ఎకరముల విస్తీర్ణం గల గ్రామ నిమిత్తం ఉండ బడిన భూమిలో ఏలాంటి అనుమతులు లేకుండా స్థానిక తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఇళ్ళ నిర్మాణం చేపట్టారని స్థానిక తహాశీల్దారుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలే




దన్నారు. ఇప్పటికైన అధికారులు నిర్లక్ష్యం వీడి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలన్నారు. స్పందించిన తహాశీల్దార్ విజయ్ కుమార్ విచారించి చర్యలు చేపడతామన్నారు. పెద్దబోధనం గ్రామంలోని తన వ్యవసాయ పోలంలో 11కె.వి.విద్యుత్తు తీగలు క్రిందకు వేలాడుతున్నాయని వాటిని సరిచేసి ఎత్తులో ఏర్పాటు చేయాలని గతంలో నిర్వహించిన సర్వే3 సమావేశాల్లో సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదన్నారు. వాటి వల్ల ఏదైన ప్రమాదం సంభవించి, ప్రాణ నష్టం వాటిల్లితే విద్యుత్తు ఏ.ఈ.రమణయ్య భాద్యత వహించవలసి ఉంటుందని ఎంపీటిసి నరసింహులు హెచ్చరించారు. మండలానికి ఉచితంగా మంజూరైన మినుము విత్తనాలను వ్యవసాయాధికారి రంగనేతాజి తెలుగు తమ్ముళ్ళకు వారి ఇంటి వద్దకు తీసుకెళ్ళి పంపిణి చేశారని, ప్రభుత్వం సోమ్ము రైతులందరికి పంపిణి చేయాలని సర్పంచ్ రేనాటి బాలీశ్వరరెడ్డి ఆరోపించారు. అందుకు స్పందించిన వ్యవసాయ సహయకురాలు అలా చేయలేదని జవాబిచ్చారు. వారి నివేదికను తెలియజేస్తు ఈఓపిఆర్డి తాహెర్హ్సేన్ మాలాడుతూ మండలంలో స్వామిత్వ సర్వేకు గోడిగనూరు, గోట్లూరు, రాజోలి,నేలంపాడు,మద్దూరు, బ్రాహ్మణపల్లె, పెద్దబోధనం, రాంపల్లె, చింతలచెరువు, శెట్టివీడు, కలుగోట్లపల్లె ఎంపికైనట్లు తెలిపారు.ఈసర్వేలో గ్రామాలలోని నివాస ఇళ్ళకు సంబంధించి కొలతలతో పాటు దిశలను గుర్తిస్తారన్నారు. పశువైద్యాధికారి సాయిబాబా మాట్లాడుతూ పెయ్య దూడల ఉత్పత్తికి ప్రభుత్వం సబ్సిడి ద్వారా పాడి రైతులకు రూ.150లకు ఇంజక్షన్ పంపిణి చేస్తుందని, పాడి రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. పాఠశాలకు 5 కి.మి దూరంలో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రయాణా ఖర్చులు మంజూరు చేస్తుందని ఎంఈఓ అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ముల్లా రఫీ, ఆశీర్వాదమ్మ, ఎంపీటిసి సభ్యులు లక్ష్మీరెడ్డి, ఎం.ఫయాజ్, నరసింహ్ములు, రజేశ్వరి సర్పంచ్లు రేనాటి బాలీశ్వరరెడ్డి, లక్ష్మీబాయి, దస్తగిరిరెడ్డి, సంజీవరాయుడు, మండల అధికారులు ఎఈ కొండారెడ్డి, నవీన్, శివరామలింగారెడ్డి, సాయిబాబా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగ తెగి బర్రె, రెండు పందులు మృతి



**గడివేముల, మేజర్ న్యూస్ :** విద్యుత్ తీగ తెగి బర్రె , రెండు పందులు మృతి చెందిన సంఘటన గడివేముల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితురాలు రంగమ్మ తెలిపిన వివరాల మేరకు ఆదివారం గడివేములలోనీ షాది ఖానా వెనక బర్రెలను మేపుతుండగా ఎల్ టి లైన్ తీగ తెగి బర్రె మరియు రెండు పందుల పైన పడటంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయని, బర్రె దాదాపు 80 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయింది. అలాగే రెండు పెద్ద పందులు దాదాపు 40 వేల రూపాయలు నష్టం వాటిలిందని సంబంధిత యజమానులు వాపోయారు. వీరికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలని వారు కోరారు.

# మాజీ ఎంపీపీని పరామర్శించిన టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతును గోనెగండ్ల టీడీపీ నాయకులు కొత్తింటి ఫక్రుద్దీన్, అక్బర్, భారతం రహంతుల్లా, రాజశేఖర్ఆచారి, కడపల చిన్న వెంకటేశ్, సత్యనారాయణ ఆదివారం పరామార్శించారు. హనుమంతు గత కొన్ని నెలలుగా వెన్నెముక నొప్పితో బాధపడుతూ బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్సఆదివారం గాజులదిన్నె కు వచ్చారు. విషయంను తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి యోగక్షే మాలు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హన మంతు త్వరగా కోలుకుంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.


మాజీ ఎంపీపీ హనుమంతును పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

# విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలి

- నంద్యాల జిల్లా యోగా సంఘం చైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి
- రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** విద్యార్థులుప్రతిరోజుక్రమంతప్పకుండా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జిల్లా యోగ అసోసియేషన్ ఛైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డలోని ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి యోగా హాల్లో జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్, జూనియర్,సీనియర్ బాలబాలికల విభాగంలో నిర్వహించిన ఎంపిక పోటీలకు రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి పాటు జిల్లా సంఘం కార్యదర్శి హనుమంత్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిధులుగా హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ మొదటి వారంలో ద్వారకాతిరుమలలో జరగబోయే 50 వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలకు నంద్యాల జిల్లా తరపున ప్రతినిత్యం వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్,బాబు,మనోహర్ బాబు,బుచ్చిబాబు,బాలస్వామిరెడ్డి, దివాకర్,రవి,రామచంద్ర, సుబ్బారాయుడు, ఓబన్న, షేక్షావలి, అక్బర్, ప్రతాపరెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.


విద్యార్థులతో నంద్యాల జిల్లా యోగ సంఘం చైర్మన్, యోగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# పాండురంగాపురం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం

-"అభిరక్షణ" పేరుతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

-దాదాపు 200 మందికి దంత పరీక్షలు -ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కెఎం రెడ్డి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నోటి శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అందువల్ల దంతాలను పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమని కెఎం రెడ్డి డెంటల్ కేర్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ అధినేత ప్రముఖ దంత వైద్య నిపుణులు కె.ఎం.రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల మండలంలోని పాండురంగాపురం గ్రామంలో కె.ఎం.రెడ్డి డెంటల్ కేర్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ఆధ్వర్యంలోఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ఎం రెడ్డి మాట్లాడుతూ నోటి శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అందువల్ల దంతాలను పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమని, నోటి నుంచి బ్యాక్టీరియా రక్త ప్రవాహంలోకి ప్రవేశించి శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూపుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు దంత ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కె ఎం రెడ్డి డెంటల్ కేర్ అండ్ ఇంప్లాట్ సెంటర్ ఆధ్వర్యంలో "అభి రక్షణ" పేరుతో నంద్యాల పట్టణంలోని అన్ని వార్డులలో మరియు నంద్యాల , గోస్పాడు, బండి ఆత్మకూరు వెలుగోడు గడివేముల మహానంది, పాణ్యం మండలాలలో ఉచిత దంత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె ఎం రెడ్డి అన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి : ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే వేతన సవరణ సంఘాన్ని నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అడమిక్ కమిటీ సభ్యులు కె.సాంబశివుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. 11వ వేతన సవరణ సంఘం గడువు ముగిసి రెండు సంవత్సరములు పూర్తి అయినప్పటికీ నేటికీ 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే నూతన వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలని, అలాగే 72, 73, 74 జీవోలను అమలు చేయాలని వారు కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అలాగే 2004 సెప్టెంబర్ 1 వ తేదీకి ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ద్వారా ఆదేశాలు జారీ చేసిందని, దేశంలో చాలా రాష్ట్రాలు ఈ ఉత్తర్వులను అమలు చేశాయని, అయితే మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికైనా 2003 డీఎస్సీ ద్వారా నియామకమైనఉపాధ్యాయులు, పోలీసులు,ఇతర ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల మంది ఉన్నారని, వీరికి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం( డిఏ ) చెల్లించాలని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క డి ఏ కూడా చెల్లించలేదని ఇప్పటికైనా ప్రభుత్వము పెండింగ్‌లో ఉన్న మూడు డి ఏ లను వెంటనే చెల్లించాలని, అలాగే దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న డి ఏ బకాయిలను, 11వ పిఆర్సి మరియు సరెండర్ లీవ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు టి.గోపాల్ రావు, ఆర్. జయరామ్, ఎస్. మహబూబ్ బాషా,జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి, వివిధ మండలాల బాధ్యులు నగిరి వెంకటేశ్వర్లు, ఎస్. ఖలీల్ అహ్మద్,కె. రాముడు, వి. సుబ్బరాయుడు, ఎస్. కాసిం సాహెబ్,ఇ. రామాంజనేయులు, ఎన్. చిన్న మద్దిలేటి, ఎన్. రాంప్రసాద్, జి. గోవర్ధన్, పోలియా నాయక్,ఎం. ప్రతాపరెడ్డి, లింగాల బాలస్వామి, పి. నాగార్జున, కె. వెంకటరామిరెడ్డి, పి.రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య

## మయన్మార్‌లో కిడ్నాప్‌కు గురైన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 11మంది యువకులు ఉపాధి నిమిత్తం మయన్మార్ దేశానికి వెళ్లి అక్కడ కిడ్నాప్‌కు గురికావడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు ఉమ్మడి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ బైరెడ్డి శబరి బాధితులకు హామీనిచ్చారు. ఆదివారం ఢిల్లీలోని హోటల్ లీ మెరీడియన్‌లో ఏపికి చెందిన కిడ్నాప్‌కు గురైన 11మంది యువకుల బంధువులు ఎంపీ బైరెడ్డి శబరిని కలిసి తమ సమస్యను వివరించారు. మయన్మార్‌లో ఉపాధి కోసం వెళ్లి కిడ్నాప్‌కు గురయ్యారని బాధితులు స్వయానా తమ బాధను తెలిపారు. ఆమె బాధితులతో మాట్లాడి సమస్యను కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపీ భరోసా ఇచ్చారు.


కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# పారిశుధ్య కార్మికుడు మృతి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో పని చేస్తున్న ప్రభుత్వ పారిశుధ్య కార్మికుడు ఎగ్గోని ఓబులేసు (42) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతి కార్యనిర్వహణాధికారి తారేకేశ్వరి ఆదివారం ఆళ్ళగడ్డ పట్టణంలోని మృతుడి ఇంటికెళ్ళి ఓబులేసు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపం తెలియజేసారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం సహాయం క్రింద రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి బార్య సలోమికి అందజేసారు.

సూర్య

సోమవారం | 11 ఆగస్టు 2025

# ప్రజా సమస్యల పై పోరాడుదాం

- చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక రాజకీయం..అధికారంలో పక్షంలోఉన్నప్పుడు మరొక రాజకీయం
- దేశంలో ఆర్ఎస్ఎస్ అజెండాలే అమలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడు దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. ఆదివారం పున్నమి ఫంక్షన్ హాల్ నందు రెండ్రోజుల పాటు జరుగుతున్న సిపిఐ 24వ జిల్లా మహాసభలలో రెండోరోజు ప్రతినిధుల సభలో రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రతినిధుల సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్, విరుపాక్షి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి శ్రావణిలు అధ్యక్షత వర్గంగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానుద్దేశించి కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు అంతటా కమ్యూనిస్టు పార్టీలను ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిత్యం కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, శ్రామికులు మహిళల పక్షాన నిలిచి వారి వాణి వినిపిస్తున్నందునే వారు మనవైపు ఉన్నారన్నారు. పార్టీ బలోపేతం కావాలంటే ప్రజా సంఘాలు బలంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఏఐటియుసి, ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్, రైతు సంఘం మహిళా సమాఖ్య బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని గ్రామ స్థాయి తీసుకువచ్చేందుకు దృష్టి సారించాలన్నారు. పేరుకే కూటమి ప్రభుత్వమైనా అంతా మోడీ, అమిత్‌షాల ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తున్నారని విమర్శించారు. లౌకిక పార్టీలు ఇండియా కూటమి ద్వారానే వీటిని ఎదుర్కొనవలసి ఉందన్నారు. సెప్టెంబరు 21 నుండి 25వరకు చండీఘర్‌లో జరుగు సిపిఐ జాతీయ మహాసభల అనంతరం ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా..అధికారం చేపట్టిన తర్వాత మరోలా వ్యవమరిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉండగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని అడ్డుకోవడంలో విఫలమయ్యారన్నారు. నేడు వేలాది మంది కార్మికులను, ఉద్యోగులను తొలగిస్తున్నారని, ఇద్దరు మంత్రులు మిట్టల్ స్టీల్ కంపెనీకి అనుమతులు అడగడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి నేడు రూ. 15,485కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఎటువంటి ఉపయోగం లేని బానకచర్ల ప్రాజెక్టును రూ. 82వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే సరిపోతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు తీసుకురావాలని వీటి సాధన కోసం సిపిఐ చేసే పోరాటాల్లో తాను ఉంటానన్నారు.

**నిస్వార్థపరుడు కామ్రేడ్ దాసరి నాగభూషణం :-**

నీతి, నిజాయితీ, నిస్వార్థపరుడు కామ్రేడ్ దాసరి నాగభూషణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కొనియాడారు. ఆదివారం కామ్రేడ్ దాసరి నాగభూషణం శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం చిత్రపటానికి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం చేసిన సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఆవుల శేఖర్, ఎన లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్వి మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో భారీ వర్షం

**– కుంటలను తలపిస్తున్న పంట పొలాలు**



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. 38.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ కారణంగా వరి నారుమడులలో వర్షపు నీరు నిల్చిపోయి కుంటలను తలపిస్తున్నాయి. వర్షం కారణంగా ముందుగానే ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది వర్షపు నీరు చేరడం వల్ల నదిలో నీటి ప్రవాహం మరింతగా పెరిగింది. మండలంలో ఇప్పటికే సాగు చేసిన మొక్కజొన్న, మినుము, సీడ్ పత్తి పంటలు వివిధ దశలలో ఉన్నాయి. ఈ పంటలు ఇప్పుడు కురిసిన వర్షంతో జీవం పోసుకున్నాయి. నదీ తీర ప్రాంతాలకు వెళ్లే రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ వారు సూచించారు.

# భారీ వర్షాల పట్ల ఆర్.అండ్.బి అధికారులు అప్రమత్తంగా ఉండండి



మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ఆర్.అండ్.బి అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. వర్షాకాలం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా బలహీనంగా ఉన్న కల్వర్టుల్లో, వంతెనలు కోతకు గురయ్యే అవకాశం ఉందని ఆయా రహదారుల విషయంలో ఆర్.అండ్.బి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైనచోట్ల ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా ముందస్తుగానే అప్రమత్తమై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**– 68 మోటర్ సైకిళ్లు, 37 మద్యం సీసాలు, 180 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో పోలీసులు, ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం, నేర నియంత్రణలో భాగంగా జిల్లాలోని 8 పోలీసు స్టేషన్‌ల పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నంద్యాల సబ్ డివిజన్ పాణ్యం పోలీసు స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట ప్రాంతంలో 180 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు ధ్వంసం చేశారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ల సర్కిల్ రుద్రవరం పోలీసు స్టేషన్ పరిధిలోని మందలూరు గ్రామంలో సరైన ధృవపత్రాలు లేని 12 మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. డోన్ సబ్ డివిజన్‌లోని జలదుర్గం ఎన్.రాచర్ల బనగానపల్లి, డోన్ పట్టణంలో 13 మోటర్ సైకిళ్లు, 25 క్వార్టర్ బాటిళ్లు, 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు పోలీసు స్టేషన్ పరిధిలో బోయరేవుల గ్రామం, నందికొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పగిడ్యాల గ్రామంలో 24 మోటర్ సైకిళ్లు, 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గలవారి ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టమ్ చెక్‌డివైజ్ ద్వారా పరిశీలించారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.



వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనుమానితుల గురించి 112కు సమాచారం అందించాలని సూచించారు.

# కుప్ప కూలిన మట్టి మిద్దె

**– తప్పిన పెను ప్రమాదం**



కూలిన మట్టి మిద్దె

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల వల్ల శిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఓ మట్టి మిద్దె కూలిపోయింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ మట్టి మిద్దె కూలడం వల్ల ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. శిరివెళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గుర్రం అశోక్, అనురాధ దంపతులు వారి సంతానం మొత్తం 5 మందితో నివసిస్తున్న మట్టి మిద్దె ఒక్కసారిగా కూలిపోయింది. సమీప బంధువు ఇంట్లో వారు ఉండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అయితే ఆహార పదార్థాలు, సామాగ్రి, తదితర వస్తువులు అన్నీ ఇంట్లోనే ఉన్నాయి. ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులమైనామని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# యధేచ్ఛగా తోడేస్తున్న కెసి కెనాల్ మట్టి



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రాజనగరం, డాక్టర్ కొట్టాల ప్రాంతాల్లో మట్టి తవ్వకాలను యదేచ్ఛగా నిర్వహిస్తూ అక్రమార్కులు డబ్బు సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ల మండలం పరిధిలోని రాజనగరం, డాక్టర్ కొట్టాల, దొర్నిపాడు మండలం పరిసర ప్రాంతాల్లో కెసి కెనాల్ కట్ట వద్ద మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఒక్కో ట్రాక్టర్ మట్టికి సుమారు రూ. 500లు నుంచి రూ. 1000 వరకు తీసుకుని సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ మట్టి తవ్వకాలను కెసి కెనాల్ సంబంధిత అధికారులు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై కెసి కెనాల్ డిఈకి తెలియజేయడంతో డిఈఈ రవీంధర్ శిరివెళ్ల సిఐకి ఫిర్యాదు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




శివనాగరాజు (ఫైల్ ఫోటో)

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బాబా బృందావన్ నగర్‌లో నివాసముంటున్న వి శివనాగరాజు(44) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. శివనాగరాజు ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలురు పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 8వ తేదీన రాత్రి బాబా బృందావన్ నగర్ నుండి తన పల్సర్ బైక్‌పై ఉల్చాల రోడ్డు వై జంక్షన్ వద్ద టిఫిన్ కోసం వస్తూ ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొని తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడే ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడిక భార్య ప్రియాంక, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విద్య పై విద్యార్థి ఆసక్తి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** విద్య నేర్చుకోవాలన్న కోరిక, ఆసక్తి విద్యా దశలోనే అలవరుచుకోవాలి. సాధారణంగా పాఠశాలలకు సెలవులు ఇచ్చారంటే ఆటలు, పాటలు, సెల్‌ఫోన్‌లో మునిగిపోయే విద్యార్థులు అనేకం. కానీ ఒక విద్యార్థి ఉపాధ్యాయుడు లేకపోయినా పంట పొలంలో తండ్రి సేద్యం చేస్తూ ఉన్న సమయంలో ఆ విద్యార్థి చెట్టు కింద కూర్చుని విద్యను అభ్యసిస్తుండటంతో చూపరులు ఆసక్తిగా గమనిస్తున్నారు. మండల కేంద్రమైన కొత్తపల్లికి చెందిన నాగసురేష్ శ్రీశ్రీ రాజరాజేశ్వరీ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు సెలవుదినం కావడంతో తండ్రి వెంకటేశ్వర్లుతో పాటు పొలం పనులకు వెళ్లాడు. అక్కడ తండ్రి పొలం పనుల్లో సేద్యం చేస్తుండగా నాగసురేష్ అనే విద్యార్థి చెట్టు కింద కూర్చుని రాసుకుంటూ విద్యను అభ్యసిస్తున్నాడు. మరోవైపు వారి బాబును ఊయలలో ఊపుకుంటున్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పంట పొలంలోనే ఆ విద్యార్థి పలకపై రాసుకుంటూ చదువుకుంటుండటంతో దారిన వెళ్తున్న వారందరూ ఆసక్తిగా గమనిస్తూ విద్యార్థిని అభినందించారు.

